## పోలింగ్ కేంద్రాల్లో పనులు పూర్తి చేయాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్


మాట్లాడుతున్న కలెక్టర్ వీపీ గౌతమ్

మామిళ్లగూడెం, నవంబర్ 23: పోలింగ్ కేంద్రాల్లో వసతులు, పెయింటింగ్ పనులు రెండు రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. గురువారం నూతన కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఇంజినీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలింగ్ కేంద్రాల్లో పనులపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి పోలింగ్ కేంద్రంలో కనీస మౌలిక సదుపాయాల కల్పన చేయాలన్నారు. మూతపడ్డ పాఠశాలలు ఉండి, పోలింగ్ కేంద్రాలుగా ఏర్పాటు చేసిన వాటిల్లో వసతులతో పాటు, పారిశుధ్యంపై దృష్టి పెట్టాలన్నారు. మన ఊరు–మన బడిలో ఎంపిక కాని పాఠశాలల్లో పోలింగ్ కేంద్రాలు ఉన్న చోట కాంపౌండ్ వాల్ పనులు, పట్టణ ప్రాంతాల్లో మునిసిపల్ ఇంజినీరింగ్ శాఖ, గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ శాఖలు చేపట్టి పూర్తి చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ డి.మధుసూదన్‌నాయక్, జడ్పీ సీఈవో అప్పారావు, డీఈవో సోమశేఖరశర్మ, డీపీవో హరికిషన్, విద్యాశాఖ ఈఈ నాగశేషు, అధికారులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌కు ఓటు.. అభివృద్ధికి మలుపు


ఇంటింటి ప్రచారంలో బీఆర్‌ఎస్ నాయకులు

కూసుమంచి, నవంబర్ 23: ఎమ్మెల్యే బీఆర్‌ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డిని గెలిపించాలని కోరతూ కూసుమంచిలో గురువారం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో చేపట్టిన పనులతోపాటు, బీఆర్‌ఎస్ వస్తే మ్యానిఫెస్టోను వివరించారు. ఇంటింటికీ తిరిగి ఓట్లు వేయాలేని కోరారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు కొక్కిరేణి సీతారాములు, నాయకులు ఆసిఫ్ పాషా, కొక్కిరేణి వీరస్వామి, వీరవెల్లి వెంకటేశ్వర్లు, అజీజ్, నాగరెడ్డి రవీందర్ రెడ్డి, గుండా చంద్రారెడ్డి, ఉపేందర్, నలగాటి నాగయ్య పాల్గొన్నారు.

## గోపయ్య మృతికి బీఆర్‌ఎస్ నాయకుల నివాళి

తిరుమలాయపాలెం, నవంబర్ 23: మండలంలోని పిండిప్రోలులో బీఆర్‌ఎస్ నాయకుడు ఐలపొంగు వెంకన్న తండ్రి గోపయ్య (80) బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందాడు. బీఆర్‌ఎస్ మండల ఇన్‌చార్జీలు కందాళ లక్ష్మారెడ్డి, అభిషేక్‌రెడ్డి తదితరులు గోపయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు, ఎంపీటీసీ పులుగుజ్జు వెంకటేశ్వర్లు, పార్టీ గ్రామ అధ్యక్షుడు పరికపల్లి చంద్రశేఖర్, కార్యదర్శి పసలాది ముత్తయ్య, నాయకులు కిన్నెర రమేశ్, కత్తుల రాజు, బొట్ల చరణ్, రావిండ్ల రవి, పదముత్తు ప్రసాద్, పిడతల రవీందర్, గోపోజు నాగరాజు పాల్గొన్నారు.

### మాజీ వీఆర్వో లక్ష్మీనారాయణ మృతి

పిండిప్రోలులో రిటైర్డ్ వీఆర్వో రావూరి లక్ష్మీనారాయణ (65) గురువారం మృతిచెందాడు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. లక్ష్మీనారాయణ మృతదేహాన్ని పిండిప్రోలు సర్పంచ్ నామా ప్రసాద్, ఎంపీటీసీ పులుగుజు వెంకటేశ్వర్లు, పలువురు రాజకీయ నాయకులు, ఉద్యోగ సంఘాల నేతలు సందర్శించి నివాళి అర్పించారు.

## బీరోలు, పాలేరులో నగదు పట్టివేత

### బీరోలులో రూ.24.5 లక్షలు.. పాలేరులో 2.03లక్షలు
### కేసు నమోదు చేసిన పోలీసులు

తిరుమలాయపాలెం, నవంబర్ 23: మండలంలోని బీరోలు సమీపంలో పోలీసులు నగదు పట్టుకున్నారు. ఎస్ఐ.వరాల శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం.. సిబ్బందితో కలిసి మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం అర్ధరాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాము. బీరోలు–తాళ్లచెరువు రహదారిలో అనుమానాస్పదంగా కనిపించిన కారును తనిఖీ చేయగా రూ.24.5లక్షలు గుర్తించి స్వాదీనం చేసుకున్నాం. డ్రైవర్ అనీల్‌కుమార్‌తో పాటు విజయబాస్కర్‌రెడ్డి, చెన్నారావును అదుపులోకి తీసుకున్నాం. కాంగ్రెస్ పార్టీకి చెందిన డబ్బులుగా పట్టుబడిన వ్యక్తులు తెలిపారు. నగదు తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కూసుమంచి, నవంబర్ 23: కూసుమంచి మండలం పాలేరులో గురువారం తెల్లవారుజామున ముగ్గురు వ్యక్తుల వద్ద నుంచి రూ.2.03 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల ప్రచారాల్లో భాగంగా పాలేరులో వాటిని పంచుతున్న సమయంలో పట్టుబడినట్లు తెలిసింది. కాంగ్రెస్ అభ్యర్థి తాలూకు వ్యక్తులుగా పోలీసులు గుర్తించారు. ఎస్సై ఎం.రమేశ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీల్లో అనుమానంగా తిరుగుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ 2.03 లక్షలు స్వాధీన చేసుకున్నారు. ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# నాడు కరువు.. నేడు సస్యశ్యామలం

**తిరుమలాయపాలెం మండలంలో అభివృద్ధి పరుగులు**

**రాష్ట్రంలో అమలైన పథకాలు దేశంలోనే ఆదర్శం**

**ఎమ్మెల్సీ, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధు, బీఆర్‌ఎస్ అభ్యర్థి కందాళ**


ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధు, పాలేరు అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి

తిరుమలాయపాలెం, నవంబర్ 23: జిల్లాలో అత్యంత కరువు ప్రాంతమైన తిరుమలాయపాలెం మండలాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో సస్యశ్యామలంగా మార్చినట్లు ఎమ్మెల్సీ, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధు అన్నారు. మండలంలోని పిండిప్రోలు, తిరుమలాయపాలెంలో గురువారం జరిగిన బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఈ ప్రాంతంలో నిర్మించిన సాగునీటి పథకాలతో ఈ ప్రాంతంలో కరువు కాటకాలు తొలిగిపోయినట్లు చెప్పారు. ప్రస్తుతం రైతులు పుష్కలంగా పంటలు పండిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించినట్లు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచినట్లు వివరించారు. అన్ని వర్గాల అభివృద్ధి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యమని స్పష్టం చేశారు. మళ్లీ మూడోమారు కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్న కందాళ ఉపేందర్‌రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ సహకారంతో తన స్వగ్రామమైన పిండిప్రోలులో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. మళ్లీ వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని, మళ్లీ గెలిచే స్థానిక ఎమ్మెల్యే కందాళ సహకారంతో పిండిప్రోలు గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ మంత్రి సంబాని చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి, తాళ్లూరి జీవన్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్న, ప్రజాప్రతినిధులు చావా వేణు, చామకూరి రాజు, కొండబాల వెంకటేశ్వర్లు, పులుగుజ్జు వెంకటేశ్వర్లు, పరికపల్లి చంద్రశేఖర్, కొప్పుల శ్రీనివాసరావు నాయకులు పాల్గొన్నారు.

# ఖమ్మాన్ని అభివృద్ధి చేశా.. ఓటు వేసి ఆదరించండి

**రోడ్ షోలో పువ్వాడ అజయ్‌కుమార్**


రోడ్ షోలో ఓట్లు అభ్యర్థిస్తున్న పువ్వాడ


ఇంటింటి ప్రచారం చేస్తున్న పువ్వాడ వసంతలక్ష్మి

ఖమ్మం, నవంబర్ 23: ఖమ్మం నగరంలోని 18, 26వ డివిజన్ నందు ఖమ్మం బీఆర్‌ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ గురువారం రోడ్ షో ద్వారా ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. ముందుగా 26వ డివిజన్‌లో మేయర్ పునుకొల్లు నీరజ అజయ్‌కు హారతి ఇచ్చి తిలకం దిద్ది ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ.. మన ఖమ్మం.. మన అభివృద్ధి అనే నినాదంతో ఇప్పటి వరకు పని చేశానని, చేసిన అభివృద్ధి పట్ల ప్రజలు ఆలోచన చేయాలన్నారు. నేను లోకల్.. కాబట్టే ఇది సాధ్యమైందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాన్ లోకల్ వ్యక్తి అన్నారు. మున్నేరు బాధితులను ఆదుకోవడానికి ఎందుకు రాలేదని, ఇవన్నీ అడగాలి మీరు. మీకు అండగా తోడుగా ఉన్న అజయ్‌కు అండగా నిలవాలి అని కోరారు. మేయర్ పునుకొల్లు నీరజ,రామబ్రహ్మం, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, వెంకన్నగౌడ్, పల్లా రాజశేఖర పాల్గొన్నారు.

### నిత్యం మీ మధ్యనే ఉంటా..: అజయ్

రఘునాథపాలెం, నవంబర్ 23: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తొమ్మిదేళ్లు మీ మధ్యలోనే ఉన్నానని.. మరోమారు అవకాశం ఇచ్చి గెలిపిస్తే పూర్తి అభివృద్ధి సాధిస్తానని ఖమ్మం నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి అజయ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం రఘునాథపాలెం మండలం ఈర్లపూడి, దొనబండ, లచ్చిరాం తండా, కొర్లబోడుతండా గ్రామాల్లో జరిగిన రోడ్‌షోలో ఆయన మాట్లాడారు. కార్యకర్తల నడుమ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కేసీఆర్ నాయకత్వంలో ఎమ్మెల్యే, మంత్రిగా మండలాన్ని సమగ్రాభివృద్ధి సాధించానని, మరోమారు ఆదరించి గెలిపిస్తే రఘునాథపాలేన్ని అద్దంలా తయారు చేస్తానన్నారు. అభివృద్ధిని జీర్ణించుకోలేక కాంగ్రెస్ అభ్యర్థి కాలకూట విషం చిమ్ముతున్నారన్నారు.

### మార్చి నుంచి సన్న బియ్యం..

మార్చి నెల నుంచి బీఆర్‌ఎస్ ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, తద్వారా రేషన్ కార్డు ఉన్న ప్రతి పేద కుటుంబానికి సన్న బియ్యం సరఫరా జరుగుతుందని మంత్రి పువ్వాడ భరోసా కల్పించారు. మూడు బ్యాలెట్లలో మొదటి బ్యాలెట్‌లోని మొదటగా కనిపించే కారు గుర్తుకు ఓటేయ్యాలన్నారు. ప్రచారంలో నాయకులు చిట్టెం నర్సింహారావు, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

ఖమ్మం, నవంబర్ 23: ఖమ్మం బీఆర్‌ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ గెలుపును కాంక్షిస్తూ ఆయన సతీమణి వసంత లక్ష్మి గురువారం ఖమ్మం నగరంలో బీఆర్‌ఎస్ మహిళ కమిటీ అధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నగరాభివృద్ధి కోసం అజయ్‌కుమార్ చేసిన పనికి ప్రతిఫలంగా మళ్లీ కారు గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. నగరం మరింత అభివృద్ధి చెందాలంటే వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. కొల్లు పద్మ, షేక్ షకీనా పాల్గొన్నారు.

### పువ్వాడ జయశ్రీ ఇంటింటి ప్రచారం

ఖమ్మం నగరంలోని 12వ డివిజన్ కార్పొరేటర్ చిరుమమిళ్ళ లక్ష్మి అధ్వర్యంలో అజయ్‌కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ అజయ్‌కుమార్ వదిన జయశ్రీ, ఆమె కోడలు సాయి శిరిణి గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఒకప్పుడు ఎలా ఉండేది ఖమ్మం.. నేడు ఎలా ఉంది ఖమ్మం ప్రజలు గమనించాలని కోరారు. అభివృద్ధికి.. అహంకారానికి జరిగే ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధి వైపు నిలిచి అజయ్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. ఖమ్మం ప్రజలు స్థానికుడు అయిన అజయ్ కుమార్‌కు అండగా నిలవాలని, వేల కోట్ల నిధులు తీసుకొచ్చి నగర స్వరూపాన్ని మర్చేశారని, మీ సహకారంతో మరింత అభివృద్ధి చేయాలంటే కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు తన్నీరు శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# తాళం కప్పను మింగిన బాలుడు..

**బయటకు తీసిన డాక్టర్ జంగాల సునీల్‌కుమార్**

ఖమ్మం సిటీ, నవంబర్ 23: ఖమ్మం ఖిల్లాలోని రాతి దర్వాజ ప్రాంతానికి చెందిన మహ్మద్ మసూద్, రేష్మ దంపతులకు కొడుకు ముహాయిజ్ (5) రాత్రి ఆడుకుంటూ చేతిలోని బుధవారం రాత్రి తాళంకప్పను మింగాడు. బాధను తట్టుకోలేక ఏడుస్తుంటే తల్లిదండ్రులు సమీపంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు గొంతులో తాళంకప్ప ఉన్నదని, ఆపరేషన్ చేసి తొలగించాలని సూచించారు. సమ్మతించని వారు గురువారం ఖమ్మం మయూరి సెంటర్‌లోని సాయిరాం గ్యాస్ట్రో అండ్ లివర్ హాస్పిటల్‌కు వెళ్లారు. అక్కడ పరిశీలించిన డాక్టర్ జంగాల సునీల్‌కుమార్ ఎటువంటి ఆపరేషన్ లేకుండా అడ్వాన్స్‌డ్ పిడియాట్రిక్ ఎండోస్కోప్ విధానంతో గొంతును బెలూన్ సాయంతో ఎన్‌లార్జ్ చేసి తాళంకప్పను బయటకు తీశారు. సర్జరీ లేకుండా వైద్యసేవలు అందించిన డాక్టర్ సునీల్‌కుమార్‌కు బాలుడి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.


బాలుడి గొంతులో ఇరుక్కుపోయిన తాళం కప్ప

## యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో పాఠశాలకు మరుగుదొడ్లు


మరుగుదొడ్లను ప్రారభిస్తున్న రీజినల్ మేనేజర్

ఖమ్మం వ్యవసాయం, నవంబర్ 23: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో ఏర్పాటు చేపిన మరుగుదొడ్లను గురువారం ఆ బ్యాంక్ రీజనల్ మేనేజర్ హన్మంతరెడ్డి ప్రారంభించారు. గురువారం చింతకాని మండలం తిమ్మినేనిపాలెంలో సోషల్ రెస్పాన్సిబులిటిలో భాగంగా ఏర్పాటు చేసిన మరుగుదొడ్లను ఆ శాఖ అధికారులు విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ రీజనల్ మేనేజర్ టీవీఎస్ కృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిరంజీవినాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.